ప్రజాశక్తి
శనివారం 12 నవంబరు 2022
5
శ్రీకాకుళం



ఉపాధి అవకాశాల మెరుగుకు చర్యలు

శ్రీకాకుళం అర్బన్ : జిల్లాలో మత్స్యకార మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకునేందుకు తోడ్పాటును అందించాలని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మత్స్యశాఖ అధికారులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మినీ ఫిషింగ్ యూనిట్స్ కోసం 84 స్థలాలను గుర్తించామన్నారు. ఒక యూనిట్ కాస్ట్ రూ.లక్ష నుంచి రూ.3.20 లక్షలు ఉంటుందని తెలిపారు. రూ.10 లక్షల్లో కియో కోస్క్ బ్రాండ్ బిఎఫ్ఎఫ్, కెఎఫ్‌సిల తరహాలో సరఫరా చేయనున్నట్లు చెప్పారు. ఎస్‌సి, ఎస్‌టి మహిళలకు 60 శాతం రాయితీ, జనరల్‌కు 40 శాతం రాయితీపై యూనిట్లు నెలకొల్పుకోవచ్చని చెప్పారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.రాజేశ్వరి, మత్స్యశాఖ ఉప సంచాలకులు పి.వి శ్రీనివాసరావు, డిపిఒ రవికుమార్, మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు, ఎఫ్‌డిఒ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

మోడీ గో బ్యాక్

- రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న బిజెపి
- విభజన హామీలపై ప్రధాని నోరు విప్పాలి
- స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ లేదని ప్రకటన చేయాలి
- కొవ్వాడ అణుపార్కును రద్దు చేయాలి
- వామపక్షాల నాయకుల డిమాండ్
- జిల్లాలో పలుచోట్ల నిరసన కార్యక్రమాలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్, రణస్థలం, టెక్కలి రూరల్, పలాస, కంచిలి

రాష్ట్రానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్ర ద్రోహం చేస్తోందని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భవిరి కృష్ణమూర్తి, సిపిఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశాఖపట్నం పర్యటనను నిరసిస్తూ వామపక్షాలు, సిఐటియు ఆధ్వర్యాన జిల్లాలోని పలుచోట్ల నల్లజెండాలతో నిరసన కార్యక్రమాలను శుక్రవారం చేపట్టారు. మోడీ గో బ్యాక్... గో బ్యాక్ మోడీ అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఇందులో భాగంగా శ్రీకాకుళం నగరంలోని ఆర్ట్స్ కళాశాల రోడ్డు నుంచి అంబేద్కర్ జంక్షన్ వరకు ర్యాలీగా వచ్చి అక్కడ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకొస్తే ఐదేళ్లు కాదు పదేళ్లు ప్రత్యేక హోదా ఇస్తామని ప్రకటించిన నరేంద్ర మోడీ ఇంతవరకు ఎందుకు ఆ ఊసెత్తడం లేదని ప్రశ్నించారు. విభజన చట్టం ప్రకారం ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. ఎన్నో త్యాగాలతో ఆంధ్రుల హక్కుగా సాధించుకున్న విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ అమ్మకానికి బిజెపి ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిస్తే ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం స్పందించలేదని విమర్శించారు. 700 రోజులుగా స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులు, కార్మికులు ఆందోళన చేస్తుంటే కనీసం పట్టడం లేదన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ చేయడం లేదని ప్రధాని విశాఖ పర్యటనలో ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

కొవ్వాడ అణుపార్కు ఉత్తరాంధ్రకు మరణశాసనమన్నారు. అమెరికా షరతులకు లోబడి కొవ్వాడలో అణువిద్యుత్ కేంద్రం ఏర్పాటు చేయడానికి బిజెపి ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అణుపార్కు రద్దు చేయాలని శాసనసభలో తీర్మానం చేయాలన్నారు. కొవ్వాడలో అణుపార్కు ఏర్పాటుపై వైసిపి, టిడిపి ఎందుకు మాట్లాడం లేదని ప్రశ్నించారు. గుజరాత్ రాష్ట్రంలోని మితివిర్ధిలో పెట్టాల్సిన అణువిద్యుత్ కేంద్రాన్ని అక్కడి రైతులు, ప్రజలు వ్యతిరేకించడంతో బిజెపి ప్రభుత్వం కొవ్వాడకు తరలించిందని తెలిపారు. అభివృద్ధి చెందిన దేశాలైన అమెరికా, జర్మనీ, జపాన్ అణువిద్యుత్ కేంద్రాలను మూసివేస్తున్నాయని గుర్తు చేశారు. దివాళా తీసిన వెస్టింగ్‌హౌస్ కంపెనీతో కలిసి రూ.లక్షల కోట్ల ప్రజాధనంతో ఒకే చోట ఆరు అణు రియాక్టర్లు పెట్టడం దేశ ఆర్థిక వ్యవస్థకు, ప్రజల ప్రాణాలకు పెను ప్రమాదమని హెచ్చరించారు. వినాశకర కొవ్వాడ అణుపార్కును రద్దు చేస్తున్నట్లు ప్రధాని ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు, వామపక్షాల నాయకులు పి.తేజేశ్వరరావు, కె.మోహనరావు, జి.సింహాచలం, కె.నాగమణి, పి.ప్రసాద్, టి.తిరుపతిరావు, ఎం.సత్యం, ఎ.లక్ష్మి, ఎన్.వి రమణ, కొత్తకోట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాకుళంలో నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన చేపడుతున్న వామపక్షాల నాయకులు

రణస్థలం మండలంలోని పైడిభీమవరంలో సిఐటియు ఆధ్వర్యాన నల్లజెండాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్.అమ్మన్నాయుడు, జిల్లా కార్యదర్శి కె.గురు నాయుడు మాట్లాడుతూ కొవ్వాడలో అణు కుంపటి రాజేయడానికి బిజెపి ప్రభుత్వం సిద్ధమవుతోందని విమర్శించారు. కార్యక్రమంలో ఎస్.రాజా బాబు, వి.రాంబాబు, మురళి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యాన చేపట్టిన నిరసన కార్యక్రమంలో సిఐటియు నాయకులు నంబూరు షణ్ముఖరావు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొల్లి ఎల్లయ్య, డి.సూర్య నారాయణ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



టెక్కలి : నిరసన తెలుపుతున్న సిఐటియు నాయకులు

విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ లేదని ప్రధాని నరేంద్ర మోడీతో వైసిపి ప్రభుత్వం ప్రకటన చేయించాలని వామపక్ష నాయకులు డిమాండ్ చేశారు. పలాస మండలం కాశీబుగ్గ బస్టాండ్ వద్ద ప్రధాని పర్యటనను నిరసిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎన్.గణపతి, సిపిఐ నాయకులు చాపర సుందరలాల్, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు వంకల మాధవరావు, సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ నాయకులు తామాడ సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

కంచిలి రైల్వేస్టేషన్ వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి వామపక్షాల ఆధ్వర్యాన నిరసన కార్యక్రమం చేపట్టారు. మోడీ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె.గోపి, సిపిఐ నాయకులు ఎన్.నారాయణస్వామి, జె.తరణి తదితరులు పాల్గొన్నారు.


పలాస : నిరసన కార్యక్రమం చేపడుతున్న వామపక్ష నాయకులు



రణస్థలం : నిరసన తెలుపుతున్న సిఐటియు నాయకులు


కంచిలి : నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న నాయకులు

జన సమీకరణ... వైసిపి హైరానా

- జనాన్ని తరలించే ఏర్పాట్లలో మంత్రులు, ఎమ్మెల్యేలు
- నాయకుల నెత్తిన ఖర్చుల భారం
- ప్రధాని సభకు 217 ఆర్‌టిసి బస్సులు
- సాధారణ ప్రయాణికులకు తప్పని ఇక్కట్లు

విశాఖలో ప్రధాని నరేంద్ర మోడీ సభకు జనాన్ని తరలించేందుకు వైసిపి జిల్లా నాయకత్వం నానా హైరానా పడుతోంది. మోడీ సభను ఆ పార్టీ అధిష్టానం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో మంత్రులు, ఎమ్మెల్యేలకు ఆ బాధ్యతలను అప్పగించారు. దీంతో జిల్లాలోని అధికార పార్టీ ప్రజాప్రతినిధులు మండల, గ్రామస్థాయి నాయకులతో ఇప్పటికే పలుదఫాలుగా సమావేశాలు నిర్వహించారు. గ్రామ, మండలస్థాయి ప్రజాప్రతినిధులకు వాయిస్ కాల్స్, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేరుతో సందేశాలు పంపిస్తున్నారు. ఆమదాలవలసలో శాసనసభాపతి తమ్మినేని సీతారాం నివాసంలో ఆ నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన నాయకులతో శుక్రవారం సమావేశాలు నిర్వహించి దిశానిర్దేశం చేశారు.

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

విశాఖలోని ఆంధ్రా యూనివర్సిటీ ఇంజినీరింగ్ గ్రౌండ్‌లో శనివారం నిర్వహించే బహిరంగ సభలో ప్రధాని మోడీ పాల్గొనున్నారు. దీన్ని విజయవంతం చేసేందుకు బిజెపి కంటే వైసిపి నేతలే ఎక్కువ హడావుడి చేస్తున్నారు. జిల్లా నుంచి సాధ్యమైనంత ఎక్కువ మందిని తరలించేలా వైసిపి నేతలు కృషి చేస్తున్నారు. కార్యకర్తలను బస్సుల్లో తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. ప్రధానంగా శ్రీకాకుళం, ఆమదాలవలస, ఎచ్చెర్ల, నరసన్నపేట నియోజకవర్గాలపై దృష్టిసారించారు. మొత్తం 217 బస్సులను వినియోగిస్తున్నట్లు ప్రజా రవాణా శాఖ అధికారులు చెప్పారు. విశాఖ ప్రయాణానికి మిగిలిన ప్రాంతాల వారు ప్రయాసలకు లోను కావాల్సి వస్తుందనే ఉద్దేశంతో ఆ ప్రాంతాలకు బస్సులు ఇవ్వడం లేదని వైసిపి నాయకులు చెప్తున్నారు.

నాయకుల నెత్తిన ఖర్చుల భారం

ప్రధాని సభకు వినియోగిస్తున్న బస్సుల ఖర్చును ప్రభుత్వమే భరిస్తున్నట్లుగా తెలుస్తోంది. కార్యకర్తలకు అల్పాహారం, భోజన ఖర్చులు, వాటర్ బాటిల్ వంటి ఖర్చులను మాత్రం ఎమ్మెల్యేలు, మంత్రులు మండల స్థాయి నాయకుల నెత్తిన వేసినట్లు తెలుస్తోంది. విశాఖ రాజధాని కోరుతూ విశాఖలో నిర్వహించిన గర్జన ఖర్చులూ తమపైనే పడ్డాయని, ఇప్పుడు మళ్లీ విశాఖ వెళ్లాల్సి రావడంతో సొమ్ములు ఎక్కడి నుంచి తేవాలని వారు గొణుక్కుంటున్నారు. ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి, పాతపట్నం ప్రాంతాల నుంచి నాయకులు తమ సొంత వాహనాల్లో తరలివెళ్తున్నారు. ఒక నాయకుడి వెంట ఐదారుగురు వెంట వెళుతుండడంతో వారి ఖర్చులన్నీ నాయకులే చూసుకుంటున్నట్లు తెలిసింది.

సాధారణ ప్రయాణికులకు అవస్థలే

ఆర్‌టిసి బస్సుల కుదింపుతో సాధారణ ప్రయాణికులకు అవస్థలు తప్పేలా లేవు. జిల్లాలోని నాలుగు డిపోల పరిధిలో మొత్తం 345 బస్సులు తిరుగుతుండగా, ఏకంగా 217 బస్సులను విశాఖ సభకు పంపిస్తున్నారు. దీంతో 128 బస్సులనే ఆయా రూట్లలో సర్దుబాటు చేయాల్సి ఉంటుంది. రెండో శనివారం కావడంతో సొంత ఊళ్లకు వెళ్లే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. ప్రయాణికుల రద్దీ ఎక్కువ ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆర్‌టిసి అధికారులు ఎలా నెట్టుకొస్తారనేది చూడాల్సి ఉంది.

విద్యార్థులకూ తప్పని ఇబ్బందులు

బస్సుల తరలింపుతో విద్యార్థులకు ఇబ్బందులు ఎదురుకానున్నాయి. జిల్లాలో విద్యార్థుల కోసం ఉపయోగిస్తున్న 17 బస్సులనూ విశాఖ సభకు పంపిస్తున్నారు. రెండో శనివారమైనా విద్యాసంస్థలు పనిచేస్తున్నాయి. ఈనెల ఐదో తేదీన నాగులచవితి సందర్భంగా విద్యాసంస్థలకు అధికారులు సెలవు ప్రకటించారు. అందుకు బదులుగా రెండో శనివారం పనిచేయాలని విద్యాశాఖాధికారులు ఆదేశాలు జారీ చేశారు. దీంతో కళాశాలలు, పాఠశాలలకు వెళ్లేందుకు విద్యార్థులు పలు అవస్థలకు గురయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.



నిరసన చేపడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఏ ముఖం పెట్టుకుని వస్తారు

- మోడీ పర్యటనను స్వాగతించడం సిగ్గుచేటు
- డిసిసి అధ్యక్షులు బొడ్డేపల్లి సత్యవతి

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

రాష్ట్ర విభజన హామీలను తుంగలో తొక్కిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏ ముఖం పెట్టుకుని విశాఖపట్నం వస్తారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బొడ్డేపల్లి సత్యవతి విమర్శించారు. మోడీ విశాఖ పర్యటనను నిరసిస్తూ నగరంలోని ఇందిరా విజ్ఞాన్ భవన్ వద్ద శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎనిమిదేళ్లుగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి విభజన చట్టంలోని హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక నిధులు, విశాఖ రైల్వేజోన్ తదితర హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. మోడీ పాలనలో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదన్నారు. అధికారంలోకొస్తే కేంద్ర ప్రభుత్వం మెడలు వంచైనా ప్రత్యేక హోదా తీసుకొస్తానని ప్రకటించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేడు మోడీ ముందు మోకరిల్లుతున్నారని దుయ్యబట్టారు. ప్రధాని పర్యటనను స్వాగతించడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రాభివృద్ధికి సహకరించని కేంద్ర ప్రభుత్వానికి సహకరిస్తున్న రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలు రానున్న రోజుల్లో చరిత్రహీనులుగా మిగిలిపోతాయని విమర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సనపల అన్నాజీరావు, డి.గోవింద మల్లిబాబు, ఎ.కృష్ణారావు, ఆర్.సురేష్, బి.షణ్ముఖరావు, బొత్స రమణ, కె.వి.ఎల్.ఎస్ ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

విద్యా సంస్కరణల ఆద్యుడు మౌలానా

- సాంకేతిక విద్యకు పెద్దపీట వేసిన దార్శనికుడు
- కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్
- ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

విద్యా సంస్కరణలకు ఆద్యుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యాన జాతీయ విద్యా దినోత్సవం, జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ 135వ జయంతి వేడుకలను కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించారు. మౌలానా చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో విద్యాభివృద్ధికి తొలిబాట వేసిన దార్శనికుడిగా ఖ్యాతిని పొందారన్నారు. సాంకేతిక విద్య ప్రాముఖ్యతను గుర్తిస్తూ 1951లో ఖరగ్‌పూర్‌లో ఐఐటిని నెలకొల్పి సాంకేతిక విప్లవానికి బీజం వేశారన్నారు. 1953లో యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్‌ను నెలకొల్పి కళాశాలల్లో మౌలిక వసతుల ఏర్పాటుకు, ఉన్నత విద్య వికాసానికి మౌలానా కృషి చేశారని చెప్పారు.

భారత స్వాతంత్ర్య సమర యోధుల్లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ ముఖ్యులన్నారు. మౌలానా అబుల్ కలాం అజాద్ డ్రాఫ్టింగ్ కమిటీ సభ్యులుగా పనిచేసినట్లు వివరించారు.

ప్రఖ్యాత పండితుడు, కవి మౌలానా అబుల్ కలాం అని కొనియాడారు. ఆజాద్ అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పెర్షియన్, బెంగాలీ తదితర భాషల్లో ప్రావీణ్యుడు అని తెలిపారు. భారత ప్రభుత్వంలో 11 ఏళ్ల పాటు విద్యాశాఖ మంత్రిగా పనిచేశారని గుర్తుచేశారు. ఆయన మరణానంతరం కేంద్ర ప్రభుత్వం భారతరత్న బిరుదును ఇచ్చి గౌరవించిందని తెలిపారు. ఆయన జయంతి నవంబరు 11న జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహించుకుంటారని వివరించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.రాజేశ్వరి, మైనారిటీ సంక్షేమశాఖ అధికారి లక్ష్మి, శంకరరావు, వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్లు సాదిక్, రియోబ్, ముస్లిం మత పెద్దలు మహిబుల్లా ఖాన్, రఫీ, క్రైస్తవ మత పెద్దలు జీవన్, పాస్టర్ లోపింటి ప్రకాశరావు, ప్రేమ్‌కుమార్, ఎలీషా, సారా, సలీంబాబు, సిద్ధు, ఎం.ఎ బేగ్, అసదుల్లా, ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.



మౌలానా చిత్రపటానికి నివాళ్లర్పిస్తున్న కలెక్టర్ తదితరులు



మాట్లాడుతున్న ఎంపీ రామ్మోహన్ నాయుడు

మూడు రాజధానుల పేరుతో మోసం

ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు

శ్రీకాకుళం అర్బన్ : మూడు రాజధానుల పేరుతో వైసిపి ప్రభుత్వం ప్రజలను మోసగిస్తోందని ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు విమర్శించారు. ఎంపీ ల్యాడ్స్ నిధులతో నిర్మిస్తున్న బార్ అసోసియేషన్ నూతన భవన నిర్మాణ పనులను శుక్రవారం పరిశీలించారు. క్వాలిటీలో రాజీ పడవద్దని, శాశ్వతంగా నిలిచి ఉండేలా నాణ్యతా ప్రమాణాలతో నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. అనంతరం సమావేశ మందిరంలో న్యాయవాదులతో మాట్లాడారు. రాష్ట్ర విభజన అనంతరం అందరి ఆమోదంతో అమరావతిని రాజధానిగా నిర్ణయించినట్లు తెలిపారు. చట్టసభలో నాడు ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డి సైతం ఆమోదం తెలిపి అధికారంలోకొచ్చాక మూడు రాజధానుల పేరుతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని విమర్శించారు. రాష్ట్ర ప్రజలందరి నోట అమరావతే ఏకైక రాజధాని అన్న నినాదం రావాలన్నారు. మూడు రాజధానుల పేరుతో ఉత్తరాంధ్ర ప్రాంతంలో పెద్దఎత్తున భూకబ్జాలకు వైసిపి నాయకులు తెరదీశారని విమర్శించారు. అభివృద్ధి వికేంద్రీకరణ పేరుతో దోచుకునేందుకు కార్యాచరణను రూపొందించుకుని రుషికొండ మొదలు తీరం వెంబడి పెద్దఎత్తున కొల్లగొట్టారన్నారు. మరోవైపు విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కేంద్రం ప్రయివేటీకరణకు సిద్ధపడితే కనీసం నోరు మెదపడం లేదన్నారు. రైల్వేజోన్ గురించి మూడున్నరేళ్లలో ఏ ఒక్కసారైనా మాట్లాడారా అని ప్రశ్నించారు. పార్లమెంటులో సముచిత స్థానం కల్పిస్తే ప్రత్యేక హోదా సాధిస్తానన్న జగన్మోహన్ రెడ్డి ఎందుకు మాట్లాడడం లేదన్నారు. ప్రజలను మభ్య పెట్టి దోచుకోవడం తప్ప అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. హైకోర్టు ఇచ్చిన తీర్పులను సైతం లెక్క చేయని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. న్యాయవ్యవస్థ ఆదేశాలను అమలు చేయకుండా ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ధ్వజమెత్తారు. వారి మాటలను నమ్మే పరిస్థితి ఇప్పుడు రాష్ట్రంలో లేకపోవడంతో ప్రజలను రెచ్చగొట్టి ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని మరింత వెనక్కి నెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

నిధుల అవకతవకలపై ఫిర్యాదు

శ్రీకాకుళం అర్బన్ : నగరంలో శాంతినగర్ కాలనీలోని ఇండోర్ బాడ్మింటన్ స్టేడియంలోని షటిల్ బాడ్మింటన్ అసోసియేషన్ పెద్దఎత్తున అక్రమాలకు పాల్పడిందని, దీనిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని బ్యాడ్మింటన్ క్రీడాకారులు కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టరేట్‌లోని ఛాంబరులో కలెక్టర్‌ను శుక్రవారం కలిసి వినతిపత్రం అందించారు. సుమారు 120 మంది క్రీడాకారుల నుంచి నెలకు రూ.500 చొప్పున ఫీజు వసూలు చేస్తున్నారని, గడిచిన మూడేళ్లలో సుమారు రూ.21 లక్షలకు పైగా వసూలు చేసినట్లు తెలిపారు. అడ్మిషన్ ఫీజు కింద ఒక్కొక్కరి నుంచి రూ.వెయ్యి చొప్పున వసూలు చేశారని చెప్పారు. మూడేళ్లలో అక్కడ పనిచేస్తున్న ఉద్యోగికి వేతనం, ఇతర మెంటెనెన్స్ కోసం రూ.7.20 లక్షలు ఖర్చు చేసినట్లు వివరించారు. పాత ఇండోర్ స్టేడియంలోని సామగ్రిని 2012లో రూ.ఆరు లక్షలకు అమ్మినట్లు తెలిపారు. పాత నిల్వలు రూ.8 లక్షల వరకు ఉండేవని, ప్రస్తుతం ఆ మొత్తం రూ.26 లక్షల వరకు నిల్వ ఉండాల్సిన ఖాతాల్లో నిధుల్లేకుండా చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తక్షణమే విచారణ చేసి అక్రమాలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో నక్క రామకృష్ణ, కె.రమేష్‌బాబు, జగన్, టి.వేణుగోపాలరావు, అజయ్, ఖాన్ ఉన్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న జెసి నవీన్

సుడిదోమ నివారణకు చర్యలు

అధికారులకు జెసి నవీన్ ఆదేశం

ప్రజాశక్తి - నౌపడ, సంతబొమ్మాళి, పలాస

సుడిదోమ నివారణకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించారు. సంతబొమ్మాళి మండల వ్యవసాయ సలహా మండలి సమావేశంలో శుక్రవారం పాల్గొన్నారు. ఈ-క్రాప్, ఇకెవైసి నమోదు, ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై చర్చించారు. ఆరుతడి పంటల విత్తనాలు ఆర్‌బికెలో సబ్సిడీపై అందిస్తున్నామని తెలిపారు. సంతబొమ్మాళి సచివాలయం-1ను జెసి తనిఖీ చేశారు. హిమోగ్లోబిన్ ఏడు శాతం కంటే తక్కువగా ఉన్న విద్యార్థులను గుర్తించాలని ఎఎన్ఎంకు సూచించారు. తహశీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించారు. రీ సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కె.జగన్నాయకులు, తహశీల్దార్ చలమయ్య, ఎంపిడిఒ జి.ఉమాసుందరి, ఎంపిపి ప్రతినిధి మేరుగు అప్పారావు, ఎఒ శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న భూ రక్షపై నిర్లక్ష్యం వద్దని, ప్రతి భూమిని సర్వే చేసి హద్దులు గుర్తించి రాళ్లు పాతించాలని జెసి అధికారులను ఆదేశించారు. పలాస మండలం బ్రాహ్మణతర్లాలో జగనన్న భూ రక్షలో భాగంగా రైతుల భూముల్లో పాతిన రాళ్లను పరిశీలించారు. తాళ్ళ చెరువు గర్భంలో మట్టి వేసి ఆక్రమణకు గురైందని రెవెన్యూ అధికారులకు చెప్తున్నా పట్టించుకోవడం లేదని బ్రాహ్మణతర్లాకు చెందిన అమ్మఒడి సేవా సంస్థ ప్రతినిధి యాదగిరి (దాలయ్య) జెసికి ఫిర్యాదు చేశారు. ఆక్రమణలను ఎందుకు తొలగించడం లేదని తహశీల్దార్ ఎల్.మధుసూదనరావు, విఆర్‌ఒ సోమేశ్వరరావుపై జెసి ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ఆక్రమణను తొలగించాలని ఆదేశించారు. అనంతరం పలాస-కాశీబుగ్గ మున్సిపల్ పరిధిలోని 10, 12, 16 సచివాలయాలను జెసి తనిఖీ చేశారు. సచివాలయాల రికార్డులను పరిశీలించారు. సచివాలయ పరిసరాలను, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరాలను సచివాలయ వద్ద ఏర్పాటు చేసిన నోటీసు బోర్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ టి.సీతారామ్మూర్తి, మున్సిపల్ కమిషనర్ టి.రాజగోపాల్, ఇఒపిఆర్‌డి ఎం.వైకుంఠరావు, ఆర్‌ఐ రవి కుమార్, పంచాయతీ కార్యదర్శి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లాలో ట్రాఫిక్ ఆంక్షలు

శ్రీకాకుళం : ప్రధాని నరేంద్ర మోడీ విశాఖపట్నం పర్యటన నేపథ్యంలో జిల్లాలో శనివారం ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. వేకువజామున మూడు నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు శ్రీకాకుళం నుంచి జాతీయ రహదారిపై అనకాపల్లి వైపు వెళ్లే భారీ, ఇతర రవాణా వాహనాల రాకపోకలను నిలిపివేయనున్నారు. అత్యవసర సేవలు, ప్రధాని సభాస్థలికి వెళ్లే వాహనాలకు మాత్రం దీన్నుంచి మినహాయించారు.


నందిగాం : ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

ప్రతిభకు ప్రశంసలు

ప్రజాశక్తి- నందిగాం

ఈ నెల 10న శ్రీకాకుళంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీల ఎంపికలో నందిగాం విద్యార్థుల కనపరిచారు. అండర్-14 విభాగంలో 400, 600 మీటర్లల్లో జి.అభిరామ్ ప్రథమ స్థానం, 600 మీటర్లలో కె.బుజ్జిబాబు గృతీయ స్థానం, అండర్-17 విభాగంలో ఎస్.దీప్తి మూడు వేల మీటర్లలో ద్వితీయ స్థానం, ఎ.కార్తీక్ వాక్‌లో ద్వితీయ స్థానం సాధించారు. ఈ నెల 6న శ్రీకాకుళంలో నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో జి.అభిరామ్ 600 మీటర్లలో ప్రథమ స్థానం, బి.మోక్ష 800 మీటర్లు ద్వితీయ స్థానం సాధించారు. వీరిలో అభిరామ్, దీప్తి కార్తీక్‌లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరి ప్రతిభపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిబాబు, పీడీ శ్రీనివాసరావు, సిబ్బంది అభినందించారు.

పలాస : శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో ఈ నెల 7 నుంచి 10 వరకు నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి ఎంపికలో పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. బాలురు విభాగంలో ఖోఖోలో ఎం.ఉమామహేష్, టెన్నీకాయిట్‌లో బి.సిద్ధార్థ, టి.వెంకటేష్, కె.లోకనాథం, బాలికల విభాగంలో టెన్నీకాయిట్‌లో ఎం.షర్మిళ, వై.వరలక్ష్మి, కబాడ్డీలో ఎస్.ప్రేసిత, సీనియర్ బాలుర విభాగంలో టెన్నీకాయిట్‌లో కె.ప్రవీణ్‌కుమార్, ఎల్.రాజు, బాలికల విభాగంలో టెన్నీకాయిట్‌లో యు.దీపిక, కె.సుష్మిత, ఎం.సుశ్మిత ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దల్లి తులసీరావు తెలిపారు. వీరికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు పి.తవిటయ్య, బి.శంకరరావులను ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది అభినందించారు.


అవగాహన కల్పిస్తున్న మెరైన్ సిఐ దేవుళ్లు

చొరబాటుదారులపై ప్రత్యేక దృష్టి

నౌపడ: మండలంలోని భావనపాడులో దేశ తీర ప్రాంత రక్షణ చర్యల్లో భాగం గా నిర్వహించనున్న సీ విజల్-2022 కోస్టల్ ఎక్సర్సైజ్ కార్యక్రమంపై మెరైన్ సిఐ దేవుళ్లు మత్స్యకారులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 15, 16వ తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా తీర ప్రాంతాల్లో ఇండియన్ నేవీ, ఇండియన్ కోస్ట్ గార్డ్, మెరైన్ పోలీసులు, పోలీసులు, మత్స్యశాఖ సంయుక్తంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సముద్రమార్గం ద్వారా తీర ప్రాంతాల్లో చొరబాటుదారులపై దృష్టి పెట్టాలని మత్స్యకారులకు సూచించారు. మత్స్యకారులు, ప్రజలు అప్రమత్తంగా ఉంటూ దేశభద్రతలో భాగస్వాములు కావాలని కోరారు. మెరైన్ ఎస్ఐ బాలకృష్ణ, మహాలక్ష్మి పాల్గొన్నారు.

రబీ సాగుపై రైతులకు అవగాహన అవసరం

కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్


వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

రబీ సాగులో తక్కువ నీటి వినియోగంతో పాటు అధిక దిగుబడులు సాదించడానికి రైతుల్లో అవగాహన అవసరమని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. శ్రీకాకుళం రూరల్ మండలం రాగోలు వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో ఎపి నీటి పారుదల, జీవనోపాధుల అభివృద్ధి పథకంలో భాగంగా జిల్లాలోని జి.సిగడాం, రణస్థలం, ఎచ్చెర్ల, శ్రీకాకుళం, గార, ఎల్ఎన్‌పేట, సరుబుజ్జిలి, జలుమూరు, ఆమదాలవలస మండలాల్లో అపిలిప్ ప్రాజెక్టు కింద చెరువు భాగస్వామ్య రైతులకు, మండల వ్యవసాయ అధికారులకు జిల్లాస్థాయి శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ, నీటి పారుదల అధికారుల సమన్వయ చేసుకుని మండల, గ్రామస్థాయిలో సమీక్షలు నిర్వహించాలన్నారు. ఆరుతడి పంటలకు, సాగునీటి ప్రణాళికలను రైతులకు తెలియజేయాలని సూచించారు. రెండో పంటలో అపరాల సాగు, చోడి, కట్టి జనుము, మొక్కజొన్న సమగ్ర యాజమాన్య పద్ధతులు అవలంబించి అధిక దిగుబడులు సాధించేందుకు రైతుల్లో అవగాహన పెంచాలన్నారు. అలాగే డ్రోన్ల ద్వారా పురుగు మందు, ఎరువులు పిచికారీపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి కె.శ్రీధర్ రబీ కాలంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రణాళికలు వివరించారు. రాగోలు వ్యవసాయ పరిశోదనా కేంద్రం ప్రిన్సిపాల్ సైంటిస్టు పి.వి.వి.సత్యనారాయణ మాట్లాడుతూ అపరాలను సకాలంలో విత్తనాలు వేయడం, విత్తన ఎంపిక, కలుపు నివారణ, నీటి యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చునన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఎస్.నేతాజీ, కృషి విజ్ఞాన్ కేంద్రం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ భాగ్యలక్ష్మి, డాట్ సెంటర్ కో-ఆర్డినేటర్ జగన్నాథం, నైర కళాశాల ప్రొఫెసర్ డి.చిన్నంనాయుడు పాల్గొన్నారు. అనంతరం వ్యవసాయ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు.

టిడిపి పూర్వ వైభవానికి కృషి

మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

రాష్ట్రంలో వైసిపి పాలనకు ప్రజలు చరమగీతం పాడే సమయం దగ్గర పడిందని, ఆ దిశగా గ్రామగ్రామాన కార్యకర్తలు శ్రమించి టిడిపికి పూర్వ వైభవాన్ని తీసుకురావలని మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో నియోజకవర్గస్థాయి నాయకులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ నిర్మాణంలో అన్ని రాజకీయపార్టీలకంటే మెరుగైన క్రమశిక్షణ గల నాయకత్వం గ్రామాల్లో ఉందన్నారు. ఎవరెన్ని ఇబ్బందులకు గురి చేసినా, ఎన్ని ప్రలోభాలకు గురి చేసినా వాటికి తలవంచని పటిష్ట వంతమైన నాయకత్వం ఉండడం


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవి

శుభ పరిణామని పేర్కొన్నారు. క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్ ఇన్‌ఛార్జిలు, మండల అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు టిడిపి గెలుపునకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు, ఆర్‌టిఎస్ ట్రైనింగ్ ఉపన్యాశులుగా విజయనగరం నుంచి విమలారాణి, ట్రైనింగ్ ప్రోగ్రాం పరిశీలకులు పీరికట్ల విఠల్, జిల్లా నైపుణ్య విభాగాల అధ్యక్షులు వి.సంతోష్‌లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాజేష్

ఇంటర్ దశే కీలకం

ప్రజాశక్తి- కవిటి

ప్రస్తుతం మీరు కీలక దశలో ఉన్నారని, మీ తెలివితేటలు, నైపుణ్యంతో భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జనసేన నాయకుడు, కల్యాణి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత లోల్ల రాజేష్ అన్నారు. స్థానిక కళ్యాణి జూనియర్ కళాశాల ఇంటర్ విద్యార్థుల ఫ్రేషర్స్ డే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ముందుగా లోల్ల నారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ కీలక దశని, ఈ దశలో తీసుకున్న నిర్ణయాలే మనకు భవిష్యత్‌లో దశ, దిశ నిర్దేశిస్తాయని అన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్న ఈ చదువుకు ఒక సార్థకత కల్పిస్తూ, చదువుకున్న కళాశాలకూ మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శంకరరావు, ఉపాధ్యాయులు శమళ్ల రాజబాబు, బల్లెడ రమేష్, తులసి, కళ్యాణి జూనియర్ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రకు స్వాగతం

ప్రజాశక్తి- రణస్థలం


అప్పలనాయుడు

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వచ్చే ఏడాది జనవరి 27 నుంచి కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు పాదయాత్ర చేయడానికి నిర్ణయించుకోవడం ప్రజలు స్వాగతిస్తున్నారని తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర శిక్షణ శిబిరం మాజీ డైరెక్టర్, ఎచ్చెర్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. పాదయాత్రపై లోకేష్ నిర్ణయం చరిత్ర సృష్టిస్తుందన్నారు. సరైన సమయంలో ధైర్యంతమైన నిర్ణయం తీసుకోవడం శుభపరిణామన్నారు. నారాచంద్రబాబు నాయుడు ప్రతిపక్ష నాయకుడిగా ఉమ్మడి రాష్ట్రంలో సుదీర్ఘ పాదయాత్ర చేసి అధికారం వచ్చిన తర్వాత ప్రత్యక్షంగా చూసిన ప్రజా సమస్యలు పరిష్కారం చేయడానికి కృషి చేశారని గుర్తు చేశారు. లోకేష్ పాదయాత్ర నిర్ణయం యువకుల్లో, మహిళల్లో, టిడిపి కేడర్‌లో కొత్త ఉత్సవాన్ని నింపుతుందన్నారు.

పెరటికోళ్ల పెంపకంపై అవగాహన

ఇచ్ఛాపురం : మండలంలో ఈదుపురంలో గ్రామ సంఘ సమావేశం మహిళా సంఘ సభ్యులకు గొర్రె పిల్లలు, పెరటి కోళ్ల పెంపంపై ఎపిఎం ప్రసాదరావు శుక్రవారం అవగాహన కల్పించారు. లైవ్ స్టాక్ సంబంధించి గొర్రెపిల్లలు, పెరటి కోళ్లు, హర్యానా జాతి ముర్ర గేదెలు గురించి లబ్ధిదారులకు విధివిధానాలు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ నార్తు వరప్రసాద్, వైస్ ఎంపిపి వివేకానంద, విఒఎలు వివోఏలు శాంతి, లక్ష్మి, మోహిని, సబిత పాల్గొన్నారు.


పరిశీలిస్తున్న విఎఎ శివ

సుడిదోమ పంటల పరిశీలన

'ప్రజాశక్తి' కథనానికి స్పందన

పొందూరు : పొందూరు మండలం పరిధిలో కింతలి, తదితర గ్రామాల్లో సుడిదోమ సోకిన వరి పంటలను శుక్రవారం పలువురు వ్యవసాయ అధికారులు పరిశీలించారు. 'సుడిదోమ పోటు' అంటూ శుక్రవారం ప్రజాశక్తిలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. పలు గ్రామాల్లో ఆర్‌బికెలో పరిధిలో సుడిదోమ సోకిన వరి పంటలను అధికారుల ఆదేశాల మేరకు విఎఎలు పరిశీలించి రైతుల వివరాలను నమోదు చేశారు.


హాజరును పరిశీలిస్తున్న పిఒ నవ్య

పిఒ ఆకస్మిక తనిఖీ

కొత్తూరు: సచివాలయ సిబ్బంది రికార్డుల నిర్వహణ సక్రమంగా లేవని ఐటిడిఎ పిఒ బి.నవ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని సచివాలయం 1,2, అంగనవాడీ కేంద్రం, కర్లెమ్మ సచివాలయలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో సచివాలయం-2 లో రికార్డులను పరిశీలించంగా సక్రమంగా లేకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి ఆదేశించారు. అలాగే సచివాలయ సిబ్బంది ఏకారుప దుస్తులు ధరించటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అంగన్వాడీ-1 కేంద్రాన్ని పరిశీలించి రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. పిల్లలు ఎత్తుకు తగ్గ బరువు చూసుకోవాలని కార్యకర్త పి.లక్ష్మికి సూచించారు. ఈమె వెంట ఇఒపిఆర్‌డి కె.కృష్ణారావు, కార్యదర్శి వెంకటరావు ఉన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

ప్రజారోగ్యమే లక్ష్యం

వజ్రపుకొత్తూరు: ప్రజారోగ్యమే లక్ష్యంగా జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ శుద్ధి జలాలు సరఫరా చేస్తున్నామని ఉద్దానం గోపినాథపురం సర్పంచ్ కర్ని శ్రీను అన్నారు. జల జీవన్ మిషన్ ప్రాజెక్టు ఆధ్వర్యాన శుక్రవారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్దానంలో కిడ్నీ వ్యాధుల సమస్య అధికంగా ఉండడం వల్లే ప్రభుత్వం కుళాయిల ద్వారా ఇంటింటికీ తాగునీరు అందించాలనే పథకానికి రూపకల్పన చేసిందన్నారు. ఉద్దానం పరిధిలో రూ.700 కోట్లతో తాగునీరు అందించడానికి ప్రభుత్వం భారీ ప్రాజెక్టు ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇప్పటికే ప్రతి గ్రామంలో పైపులైన్, ట్యాంకు నిర్మాణ పనులు శరవేగంగా చేపడుతున్నామని అన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి కర్ని లోకనాథం, జలజీవన్ మిషన్ ప్రాజెక్టు పలాస డివిజన్ టీమ్ లీడర్ నిరంజన్, ప్రతినిధులు శివకుమార్, మురళి, కార్యదర్శి గౌతమి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సర్పంచ్ చందరరావు

బాణాపురంలో గ్రామసభ

మెళియాపుట్టి: మండలంలో బాణాపురంలో స్థానిక సర్పంచ్ పెద్దింటి చందరరావు అధ్యక్షతన శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులందరికీ ఉపాధి పనులు కల్పిస్తామని తెలిపారు. అనంతరం ఉపాధి పథకం ద్వారా గ్రామాలకు అవసరమైన పనులు చేపట్టేందుకు తీర్మానం చేశారు. ఇందుకు సంబంధించి పలు సూచనలు అందించారు. కార్యక్రమంలో ఉపాధి హామీ, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాకివలసలో కొట్లాట

కోటబొమ్మాళి: మండలంలోని పాకివలసలో గురువారం రాత్రి కొట్లాట జరిగిందని, ఈ కేసులో ఆరుగురుపై కేసు నమోదు చేశామని హెచ్‌సి కె.గణేష్ శుక్రవారం తెలిపారు. గ్రామంలో బొప్పడం చెట్టు పళ్ల కోసే విషయంలో పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీ జరుగుతుండగా... ఇప్పిలి గోవిందరావుతో పాటు మరో ఐదుగురు ఇప్పిలి కృష్ణారావు, తల్లి కరువమ్మ, భార్య చిన్నమ్మడు, తన అక్క పున్నమ్మపై దాడి చేసి గాయపరిచినట్లు కృష్ణారావు ఫిర్యాదు చేశారన్నారు. ఈ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

సిపిఐ నాయకుల నిర్బంధం

టెక్కలి : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశాఖ పర్యటన సందర్భంగా సిపిఐ నాయకులు యడ్ల గోపి, ఆనపాన షణ్ముఖరావు, ప్రభుదేవ బెహరాలను శుక్రవారం టెక్కలి పోలీస్‌స్టేషన్‌లో రెండో ఎస్ఐ ఆర్.గోపాలరావు నిర్బంధించారు. తాము ప్రధాని పర్యటనకు వెల్లడం లేదని చెప్పినా పోలీసులు వినిపించకపోవడం లేదని, ముందస్తుగా నిర్బంధించడం సమంజసం కాదని అన్నారు. కార్మిక చట్టాలను మార్చి, కొన్నింటినీ రద్దు చేసిన మోడీ కార్మిక వ్యతిరేకి అని అన్నారు. అనంతరం పూచీకత్తులపై విడిచిపెట్టారు.


పోలీస్‌స్టేషన్‌లో ఉన్న సిపిఐ నాయకులు

జ్ఞానమే శక్తి

ప్రజాశక్తి- టెక్కలి రూరల్


మాట్లాడుతున్న మురళీకృష్ణ

విద్యార్థులు జ్ఞానోపార్జనకు సర్వశక్తులు ఒడ్డాలని, జ్ఞానంలేని చదువు నిరుపయోగమని జెఎన్‌టియు కాకినాడ యూనివర్సిటీ డైరెక్టర్ అడ్మినిస్ట్రేషన్ అండ్ ప్లానింగ్ ప్రొఫెసర్ కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ అన్నారు. టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో మొదటి ఏడాది విద్యార్థులకు శుక్రవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జ్ఞానంలేని సర్టిఫికేట్ల వల్ల గుర్తింపు పొందిన ఉద్యోగాలు, ఉత్తమ సంస్థల్లో ఉన్నత విద్యాభ్యాసం చేసే అవకాశం ఉండదన్నారు. ప్రతి ఇంజినీరింగ్ విద్యార్థీ అన్ని విషయాలనూ అభ్యసించాలన్నారు. గేట్ వంటి పరీక్షల్లో క్వాలిఫై కానివారికి కొన్ని ప్రయివేటు సంస్థల్లో సైతం ఉద్యోగాలు లభ్యం కావని తెలిపారు. ఒక వ్యక్తిపై పరిసరాల ప్రభావం అధికంగా ఉంటుందని, మంచి స్నేహితులను ఎంచుకోవాలని సూచించారు. చదువు లేక పోయినా చాలా మంది తమ ప్రత్యేక నైపుణ్యతలను ఉపయోగించి సమాజంలో గొప్పగా రాణిస్తున్నారంటూ కొంతమంది పేర్లను ఉదహరించారు. సినీ రచయిత త్రివిక్రమ్ శ్రీనివాస్ మాటల ప్రయోగంతో సాధించిన ప్రగతిని వివరించారు. కార్యక్రమంలో డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వర రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, డీన్ డాక్టర్ డి.విష్ణుమూర్తి, సదస్సు కో-ఆర్డినేటర్ డాక్టర్ రవికుమార్, మారుతి పాల్గొన్నారు.

'జగనన్న ఇళ్లు పెద్ద డ్రామా'

ప్రజాశక్తి- టెక్కలి

పేదల ఇళ్ల నిర్మాణం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఆమలుజేస్తున్న జగనన్న ఇళ్ల పథకం ఒక పెద్ద డ్రామా అని టెక్కలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి కణితి కిరణ్‌కుమార్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో మూడు రోజుల పాటు


టెక్కలి : మాట్లాడుతున్న కిరణ్‌కుమార్

పర్యటించి ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడుతామని స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇళ్ళు నిర్మాణం చేపడతామని ఇచ్చిన హామీ నేటికీ ఆమలు కాలేదని విమర్శించారు. సోషల్ మీడియా వేదికగా సమాచారాన్ని ప్రజలకు వివరిస్తూ... ఆధికారంలో ఉన్న ప్రభుత్వం ఏ విధంగా ప్రజలను మోసం చేస్తుందో వివరించనున్నామని తెలిపారు. అరకొరగా ఇళ్లను నిర్మించారని, కాలనీల్లో కనీస వసతులు కల్పించకుండా గృహప్రవేశాలు చేస్తామని చెప్పడం హాస్యాస్పందంగా ఉందని అన్నారు. ఈయన వెంట గవరయ్య, రమేష్, శ్రీనివాస్, చిరంజీవి, గురయ్య, నాగు, గణపతి ఉన్నారు.

ఆమదాలవలస : జగనన్న ఇళ్లు పేదలందరికీ కన్నీళ్లు తెప్పిస్తున్నాయని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి పేడాడ రామ్మోహనరావు అన్నారు.



ఆమదాలవలస : ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలుపుతున్న నాయకులు

జనసేన పార్టీ కార్యాలయంలో ప్లకార్డులు పట్టుకొని శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇళ్ల పట్టాల పంపిణీ కోసం తక్కువ రేటు భూములను ఎక్కువ రేటుకు కొనుగోలు చేసి వైసిపి నాయకులు ఖజానాను నిలువు దోపిడీ చేశారని విమర్శించారు. ఈ నెల 12 నుంచి నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో పర్యటించి లబ్ధిదారులను కలుస్తామని తెలిపారు. ఈయనతో పాటు పైడి మురళీమోహన్, గంగు కోటేశ్వరరావు, బగ్గు సురేష్, గురుగుబెల్లి అశోక్, రాజు, రాము ఉన్నారు.

ఆయిల్ కంపెనీ పొగతో ఇబ్బందులు


పరిశీలిస్తున్న పౌర సంక్షేమ సంఘ నాయకులు

పలాస: ఇండస్ట్రీ ఏరియాలో ఆయిల్ కంపెనీ పొగతో జీడి కార్మికులు ఉక్కిరి బిక్కిరవుతున్నారని పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఎన్.గణపతి, బి.ఓంకార్, నిర్మల అన్నారు. కాశీబుగ్గ ఇండస్ట్రీ ఏరియాలో పౌర సంక్షేమ సంఘం నాయకులు శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొద్ది రోజులుగా కోరాడ శ్రీనివాస్ యాజమాన్యంలో నిర్వహిస్తున్న (వైట్ గోల్డ్) ఆయిల్ కంపెనీ నుంచి వచ్చిన పొగతో ఆ ప్రాంత వాసులతో పాటు జీడి కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆ యాజమాన్యానికి చెప్పినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత యాజమాన్యానికి ఈ పొగను పీల్చడం వల్ల పిల్లలు, పెద్దలు అందరూ అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ప్రత్యామ్నాయం కోసం ఆలోచించాలని సూచించారు. పొగ మొత్తం పక్కనే ఉన్న జీడి పరిశ్రమలోకి వెళ్లి పోయి పనిచేయడానికి ఆటంకం కలుగుతుందని జీడి కార్మికులు తమ దృష్టికి తీసుకువచ్చారని చెప్పారు. యాజమాన్యం సరైన రీతిలో మార్చక పోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.


ఎవరెస్టు అధిరోహించడమే లక్ష్యం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ప్రపంచంలో అత్యంత ఎత్తయిన ఎవరెస్టు శిఖరాన్ని అధిరోమించాలన్నదే తన లక్ష్యమని మెరుగుల నాగరాజు అన్నారు. ఇటీవల వెస్ట్ సిక్కింలో గల కబ్బురు పర్వతాన్ని ఆంధ్రప్రదేశ్ నుంచి అధిరోహించిన నాగరాజు ఈ నెల 9న శిఖరానికి చేరుకున్నాడు. ప్రస్తుత విజయనగరం జిల్లాలోని రేగిడి మండలం ఉణుకూరు గ్రామం మధ్య తరగతికి చెందిన


పర్వతారోహణలో శిఖరంపై ఉన్న నాగరాజు

నాగరాజు గత నెల 26న 53 మంది సభ్యులు ఉన్న బృందం ఈపర్వతారోహణకు బయలు దేరారు. వారిలో 39 మంది లక్ష్యానికి చేరుకోగా, అందులో నాగరాజు ఉండడం గర్వకారణం. 17,650 అడుగుల ఎత్తు, (5400 మీటర్ల) గల ఈపర్వతారోహణకు బయలు దేరిన ఈ బృందం 21 రోజుల పాటు ప్రయాణించి శిఖరానికి చేరుకున్నారు. అతని తండ్రి గౌరు నాయుడు గతంలో మృతి చెందగా... తల్లి గౌరీశ్వరి బాధతో పెంచి విద్యాబుద్ధులు నేర్పించింది. అయితే పర్వతారోహణపై ఆసక్తి పెంచుకున్న ఆయనకు నగరానికి చెందిన వైద్య నిపుణులు డాక్టర్ దానేటి శ్రీధర్ ప్రోత్సహించారు. ఆర్మీ కాలింగ్ సంస్థ వ్యవస్థాపకులు బి.వి.రమణ పర్వతారోహణపై శిక్షణ ఇచ్చి ప్రోత్సహించారని, తనకు విద్య నేర్పిన ఉపాధ్యాయుల ప్రోత్సాహం తోడవడంతో ఈ పర్వతాన్ని అధిరోహించగలిగానని నాగరాజు తెలిపారు. రానున్న రోజుల్లో ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించడమే తన లక్ష్యమని చెప్పుకొచ్చాడు.


పాడైన పంటను పరిశీలిస్తున్న రవికుమార్

రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి- ఆమదాలవలస/సరుబుజ్జిలి

సుడిదోమతో నష్టపోయిన రైతును ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ డిమాండ్ చేశారు. సరుబుజ్జిలి మండలంలోని సింధువాడలో సుడిదోమకు గురైన పంట పొలాలను రైతులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు ఏటా ఏదో ఒక రకంగా నష్టపోతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటి సమయంలోనే ప్రభుత్వం రైతులకు అండగా నిలబడాలన్నారు. ప్రభుత్వం రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుకు జరుగుతున్న నష్టాన్ని మంత్రులు, స్పీకర్, ఎమ్మెల్యేలు సిఎం దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం చేయాలన్నారు. అనంతరం ఫోన్‌లో వ్యవసాయ అధికారి బొడ్డేపల్లి పద్మనాభంతో మాట్లాడుతూ పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని కోరారు. టిడిపి నాయకులు శివ్వాల సూర్యం, తర్లాడ సురేంద్ర, మీసాల రామారావు, కింజరాపు సురేష్, రాజారావు, రాంబాబు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

ఎపిఎంకు అదనపు బాధ్యతలు


శ్యామలరావు

పొందూరు : పొందూరు వైఎస్ఆర్ కాంతి పథం ఏపిఎం గురుగుబెల్లి శ్యామలరావుకు పాఠశాల విద్యా పరిరక్షణ బాధ్యతలను విద్యాశాఖ అప్పగించింది. విద్యాశాఖలో అమలవుతున్న మనబడి నాడు- నేడు పనులు, విద్యా కానుక, అమ్మఒడి, జగనన్న గోరుముద్ద ఒంటి పథకాల అమలుకు సంబంధించిన పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అప్పగించిన ఈ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానని తెలిపారు.

నేడు ఆర్‌టిసి విశ్రాంత ఉద్యోగుల సమావేశం

శ్రీకాకుళం అర్బన్ : ఆర్‌టిసి విశ్రాంత ఉద్యోగుల సమావేశం శనివారం సంఘం కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు నాయకులు కొర్లాపు గణేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో పిఎఫ్, లైఫ్ సర్టిఫికేట్ల అందజేత, సిఎల్ గ్రాట్యూటీ తదితర అంశాలపై చర్చించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశానికి సంఘం నాయకులు ఆర్.పి.రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.అప్పారావు, ఎస్.ఎస్.ఆర్.శర్మ, గౌరవ అధ్యక్షులు పి.రాధాకృష్ణ, ఎ.ప్రతాప్, ఎం.పెంటయ్య, పి.భాస్కరరావు పాల్గొంటారని చెప్పారు. విశ్రాంత ఉద్యోగులు పాల్గొవాలని కోరారు.

బూర్జ వైద్యాధికారిగా రాజశేఖర్


రాజశేఖర్

బూర్జ : బూర్జ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా రాజశేఖర్ శుక్రవారం బాధ్యతలను చేపట్టారు. ఈయన పొందూరు పిహెచ్‌సి వైద్యాధికారిగా పనిచేస్తూ... ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లోనీ ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలను అందిస్తామని అన్నారు. అలాగే కుటుంబ నియంత్రణ ఆపరేషన్ ఎక్కువగా నిర్వహించేలా కృషి చేస్తానన్నారు. ఇంతవరకు పనిచేసిన వైద్యాధికారి సతీష్‌కుమార్ ఉన్నత చదువుల కోసం వెళ్లారు.

విదేశీ ఉద్యోగాల పేరిట మోసం

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

విదేశాల్లో ఉద్యోగం సంపాదించి అనతికాలంలో నాలుగు పైసలు వెనకేసుకుని పిల్లాపాపలతో సంతోషంగా జీవించాలి పలువురు తపన పడుతుంటారు. దీనిని ఆసరాగా తీసుకుని వారి జీవితాలపై నకిలీ ఏజెంట్లు కోలుకోవాలని దెబ్బ కొడుతున్నారు. బంగారు భవిష్యత్‌పై ఆశతో వేలాది రూపాయలు అప్పులు చేసి కుటుంబాన్ని విడిచిపెట్టి విదేశాలకు వెళుతున్న ఎంతోమంది యువకులు నిత్యం ఏదో ఒక రూపాన ఇబ్బందులు గురవుతున్నారు. జిల్లాలోని ముఖ్యంగా ఉద్దాన ప్రాంతంలో నకిలీ ఏజెంట్ల బారినపడి మోసాలకు గురవుతున్నారు. నకిలీ ఏజెంట్ల మాయమాటలకు మోసపోయిన వదంతం మరొకటి వెలుగులోకి వచ్చింది. కుమ్మరి నారాయణ (సున్నాడా) డి.కేశవరావు, డి.మురళి (దుగానపుట్టిగ), ఆర్.శ్రీనివాస్ (మొగిలిపాడు), రెల్ల శ్రీనివాసరావు (బెండి), పూతి అచ్యుతరావు (రౌతుపురం) తదితర యువకులు నకిలీ ఏజెంట్ చేతిలో మోసపోయినట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. మూడు నెలల క్రితం ఖతార్ మలేషియాలో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పడంతో ఒక్కొక్కరు రూ.90 వేల చొప్పున బహడపెల్లి గ్రామానికి చెందిన పుచ్చ సంతోష్‌కు ముట్టచెప్పినట్లు వారు తెలిపారు. అప్పట్లో మలేషియాలో ఉద్యోగం అని చెప్పి చెన్నయ్ తీసుకువెళ్లి అక్కడ 20 రోజులు ఉంచి సరైన వాసతి సౌకర్యాలు కల్పించకుండా రేపు, మాపు మలేషియా పంపిస్తామంటూ చివరకు చేతులెత్తేసారని తెలిపారు. చేతిలో చిల్లి గవ్వ లేకుండా చివరకు ఆపసోపాలతో స్వగ్రామాలు


వాపోతున్న బాధితులు

చేరుకున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తీరా తమకు జరిగిన మోసాన్ని ఏజెంట్ వద్ద ప్రస్తావించి... తమకు తిరిగి డబ్బులు ఇవ్వాలని అడగగా మొహం చాటేస్తున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న తమకు న్యాయం చేయాలంటూ శుక్రవారం బాధితులు పోలీసులను ఆశ్రయిస్తామని తెలిపారు. దీనిపై ఇంతవరకు తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని వజ్రపుకొత్తూరు ఎస్ఐ మధుసూదనరావు తెలిపారు.



పోస్టర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణదాస్

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

ప్రజాశక్తి- పోలాకి

నిరంతరం ప్రజల్లో ఉండి ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించడానికే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండలంలోని పల్లిపేట పంచాయతీ పరిధిలో ఉన్న చిత్తసానిపేటలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఐదుగురు భాగంగా గ్రాములు ఇళ్లు లేవని, తాగునీటి సౌకర్యం లేదని వివరించారు. దీనిపై ఎమ్మెల్యే ఆరా తీశారు. 43 ఇళ్లు మంజూరు కాగా, 23 మందికి పట్టాలు ఇచ్చినట్లు గుర్తించారు. మిగిలిన స్థలం లేక పట్టాలు ఇవ్వలేదని అధికారులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపిపి ప్రతినిధి ముద్దాడ బైరాగినాయుడు, మండల కన్వీనర్ కణితి కృష్ణారావు, సర్పంచ్ ప్రతినిధి ధూళి రమణారెడ్డి పాల్గొన్నారు.



ఈ-శ్రమ్ కార్డులను రిజిస్ట్రేషన్ చేస్తున్న సిబ్బంది

ఈ-శ్రమ్ కార్డులపై అవగాహన

ప్రజాశక్తి- ఆమదాలవలస

భద్రతే కుటుంబానికి రక్ష అని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ నీల భానుబాబు అన్నారు. పట్టణ శివారున ఉన్న ఫ్లైఓవర్ దిగువన కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ-శ్రమ్ కార్డుల గురించి ఆటో డ్రైవర్లకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికులకు ఈ-శ్రమ్ కార్డును ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్డు కోసం 16 నుంచి 59 సంవత్సరాల మధ్య ఉన్న కార్మికులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, అలాగే ఆదాయ పన్ను చెల్లింపుదారులు ఈ పథకానికి అనర్హులని తెలిపారు. ఈ కార్డు పొందిన ప్రతి ఒక్కరికీ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం కింద రూ.2 లక్షలు ఉచిత ప్రమాద బీమా వర్తిస్తుందని తెలిపారు. ఒకవేళ ప్రమాదంలో అంగవైకల్యం సంభవిస్తే రూ.లక్ష బాధితుడికి అందజేస్తారని తెలిపారు. సాయి దుర్గ ఆటో డ్రైవర్స్ సంక్షేమ సంఘం ఆటోడ్రైవర్లకు రిజిస్ట్రేషన్ చేసి గుర్తింపు కార్డులను అందజేశారు. కార్యక్రమంలో కార్మిక శాఖ సిబ్బంది సాగర్, ప్రసాద్, ఆటో యూనియన్ నాయకులు నీలంనాయుడు, ఎస్.ఆర.రమణ, తిర్లంగి నాగు, శ్యామలరావు, శశి కుమార్ పాల్గొన్నారు.

తెగుళ్ల నివారణపై సూచనలు



నందిగాం : మాట్లాడుతున్న ఎంపిపి శ్రీరామ్మూర్తి

నందిగాం: ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో వరి పంటపై తెగుళ్లు ఆశిస్తున్న దృష్ట్యా గ్రామాల్లో తెగుళ్ల నివారణపై రైతులకు వ్యవసాయాధికారులు సూచనలు, సలహాలు ఇవ్వాలని ఎంపిపి ఎన్.శ్రీరామ్మూర్తి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయశాఖ సిబ్బంది గ్రామాల్లో రైతులకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని సూచించారు. అన్ని గ్రామాల్లో ఈ-క్రాప్ చేసిన నేపథ్యంలో రైతులు పండించిన ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఇబ్బంది కలగకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలు మిల్లర్ల పాత్ర ఉండకూడదన్నారు. వాలంటీర్లు, వ్యవసాయ శాఖ సిబ్బంది సమన్వయ పరుచుకుని సకాలంలో రైతులకు ప్రభుత్వం నుంచి డబ్బులు అదే విధంగా చూడాలన్నారు. రబీ సీజన్‌లో ఆరుతడి పంటలపై రైతులను చైతన్యపరచాలన్నారు.

అనంతరం సబ్సిడీపై రైతులకు ప్రభుత్వం అందజేసిన మినుము విత్తనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ శ్యాంసుందర్రావు, పిఎసిఎస్ అధ్యక్షులు కురమాన బాలకృష్ణారావు, ఎంపిడిఒ హెచ్.వి.రమణమూర్తి, వ్యవసాయ శాఖ అధికారి శ్రీకాంత్‌వర్మ, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితులు చిన్ని జోగారావు యాదవ్, వైస్ ఎంపిపి ప్రతినిధి ఆర్.కుర్మారావు, సర్పంచ్ మడపాల సంజీవరావు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: సుడిదోమ వల్ల మండలంలో చాలా గ్రామాల్లో రైతులు నష్టపోయారని, వారికి వ్యవసాయాధికారులు నష్టపరిహారం అందేవిధంగా చర్యలు తీసుకోవాలని ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్‌పిటిసి దుబ్బ వెంకటరావులు అన్నారు. కొత్తపేట రైతుభరోసా కేంద్రంలో మండలస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. అంతకుముందు జిల్లా రిసోర్స్ సెంటర్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ త్రినాధస్వామి, డిఎఎటిటిసి సైంటిస్ట్ పి.వెంకటరావుతో కలిసి మండలంలో సుడిదోమతో నష్టం జరిగిన పంట పొలాలను సందర్శించారు. కార్యక్రమంలో జిల్లా రైతుభరోసా అడ్వైజరీ కమిటీ సభ్యులు కవిటి రామరాజు, కవిటి నర్సింహపుడు, ఎఒ ఎన్.గోవిందరావు పాల్గొన్నారు.

బూర్జ : మండలంలోని ఏ ఒక్క రైతు నష్టపోకుండా వ్యవసాయాధికారులు చర్యలు చేపట్టాలని జెడ్‌పిటిసి బెజ్జిపురపు రామారావు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఎంపిపి ప్రతినిధి కర్నేన నాగేశ్వరరావు, ఎంపిడిఒ సురేష్ కుమార్, తహశీల్దార్ రమణారావు, వ్యవసాయ సలహా మండలి సభ్యులు రాజగోపాల్, ఎఒ రాజేశ్వరరావు, అనురాధ మురళి, వ్యవసాయ సహాయకులు వసంత, హేమలత పాల్గొన్నారు

మెళియాపుట్టి : వ్యవసాయ అధజకారులు సూచనలతో, సలహాలతో పంటలు సాగు చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చునని వ్యవసాయ సలహా మండలి చైర్మన్ అలికాన మాధవరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎఒ దానకర్ణుడు అధ్యక్షతన మండల వ్యవసాయ సలహా సంఘ సమావేశం నిర్వహించారు. వెటర్నరీ డాక్టర్ అనిల్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎఒ మాట్లాడుతూ మినుములు, పెసలు, రాగులు విత్తనాలు రాయితీపై రైతు భరోసా కేంద్రాల్లో అందజేస్తున్నామని చెప్పారు.

వజ్రపుకొత్తూరు : ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తరలించడం ద్వారా సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు, మాజీ జడ్‌పిటిసి దున్న వీరాస్వామి అన్నారు. మండల మహిళా సమాఖ్య భవన్‌లో మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాళ్లకు రూ.1623 పొందాలని సూచించారు. సమావేశంలో ఎంపిపి ప్రతినిధి ఉప్పరపల్లి ఉదయ్ కుమార్, ఎడిఎ ఎల్.వి.మధు, తహశీల్దార్ బి.అప్పలస్వామి, ఎంపిడిఒ సిహెచ్.ఈశ్వరమ్మ, ఎఒ కిరణ్‌వాణి, అగ్రికల్చర్, హార్టికల్చర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: మండలంలోని 38 గ్రామ పంచాయతీల్లో నిర్మిస్తున్న గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు. వెల్నెస్ సెంటర్లు, బాల్కమిల్ సెంటర్లు నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఎంపిడిఒ కె.ఫణీంద్రకుమార్ ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశం మందిరంలో మండల పరిషత్ అధ్యక్షులు రోణంకి ఉమామల్లేశ్వరావు, జెడ్‌పిటిసి దుబ్బ వెంకటరావు సచివాలయ, కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో రైతు భరోసా కేంద్రాల జిల్లా అడ్వైజరీ కమిటీ సభ్యులు కవిటి రామరాజు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

భవన నిర్మాణాలు వేగవంతం



మెళియాపుట్టి : మాట్లాడుతున్న భవానీ శంకర్

ప్రజాశక్తి- నందిగాం

మండలంలోని సచివాలయాల పరిధిలో చేపడుతున్న భవన నిర్మాణాలు పనులు త్వరితగతిన పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపిపి నడుపూరు శ్రీరామ్మూర్తి ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాలన ప్రజలకు మరింత చేరువవ్వాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, బల్క్ మిల్క్ సెంటర్లు, వైద్యశాఖ భవనాల పనులు వేగవంతం చేయాలన్నారు. ప్రభుత్వం త్వరలో నిధులు విడుదల చేయనున్న దృష్ట్యా పనులు పూర్తి చేయాలని కోరారు. సిమెంట్, ఇసుక విషయమై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు. ఎంపిడిఒ హెచ్.వి.రమణమూర్తి, పిఎసిఎస్ అధ్యక్షులు కురమాన బాలకృష్ణారావు, ఇంజినీరింగ్ అధికారి పి.సంతోష్, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితులు చిన్ని జోగారావు యాదవ్, వైస్ ఎంపిపి ప్రతినిధి ఆర్.కూర్మారావు, సర్పంచ్‌లు సంజీవరావు, దేవేంద్రరావు పాల్గొన్నారు.

మెళియాపుట్టి: ప్రభుత్వ భవన నిర్మాణాలు వేగవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి టి.భవానీశంకర్ అన్నారు. స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, సచివాలయం సిబ్బందితో శుక్రవారం సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ పి.సరోజని, ఎంపిపి ప్రతినిధి బి.ఉదయ్‌కుమార్, జెడ్‌పిటిసి జి.ఎండయ్య, వైస్ ఎంపిపి సవర ఆదినాయుడు, పాడి ధనలక్ష్మి పాల్గొన్నారు.

టెక్కలి రూరల్ : మండలంలో సచివాలయాలు పూర్తి చేయాలని ఎంపిడిఒ చింతా లక్ష్మీబాయి ఆదేశించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, మండల ఇంజనీరింగ్ అధికారితో సమావేశం నిర్వహించారు. మండలంలో రైతు భరోసా కేంద్రాలు హెల్త్ సెంటర్లో సచివాలయాలు భవనాలను పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్.నాయుడు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాగేశ్వరరావు

'ఐతమ్' విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి - టెక్కలి రూరల్

టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో మూడో ఏడాది బిటెక్ సివిల్ కోర్సు చదువుతున్న 138 మంది విద్యార్థులకు ఎపిఎస్‌ఎస్‌ఎసి ఆధ్వర్యాన వారం రోజుల పాటు 'అడ్వాన్స్ స్కిల్ ఓరియెంటెడ్ కోర్స్-1' అనే అంశంపై నిర్వహించిన శిక్షణ శుక్రవారంతో ముగిసిందని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు తెలిపారు. స్ట్రెంగ్త్ అండ్ క్వాలిటీ అండ్ కాంక్రీటు బై యూజింగ్ టూల్స్, యూసేజ్ ఆఫ్ రీబండ్ హేమర్ అండ్ అల్ట్రాసోనిక్ పల్స్ వెలోసిటీ టెస్ట్ ఈజ్ డన్ వంటి ఇతర అంశాలపై శిక్షణ ఇచ్చామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, హెచ్‌డి డాక్టర్ పి.దినకర్, ఎపిఎస్‌ఎస్‌ఎసి స్పాక్ డాక్టర్ వి.అశోకుమార్, శిక్షణా నిపుణులు సాయిరామ్ నేరేడు, సాయిరామ్ పల్లల, బ్రాంచి కో-ఆర్డినేటర్ షణ్ముఖ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జయంతి

పారదర్శకంగా ధాన్యం కొనుగోలు

ప్రజాశక్తి- జలుమూరు

పారదర్శకంగా ధాన్యం కొనుగోలు చేపడుతున్నట్లు పౌరసరఫరాల శాఖ డిఎం పి.జయంతి అన్నారు. మండలంలోని పోగోడులో ధాన్యం కొనుగోలుపై రైతులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల కల్లాల వద్దకే అధికారులు వచ్చి ధాన్యం కొనుగోలు చేపడతారని అన్నారు. దీనికోసం ప్రతి రైతు భరోసా కేంద్రానికీ ఒక వలంటీర్‌ను నియమించామన్నారు. ధాన్యం కొనుగోలు చేయు విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహశీల్దార్ బి.స్వతం, ఎంపిడిఒ జి.వి.రవికుమార్, ఎఒ కె.సురేష్, సిఎస్‌డి టిపి గణేష్, సర్పంచ్ దామ మన్మథరావు పాల్గొన్నారు.



ఓదార్చుతున్న ఎంపీ రామ్మోహన్ నాయుడు

ఎంపీ పరామర్శ

ప్రజాశక్తి- ఆమదాలవలస

మండలంలోని దన్నానపేటకు చెందిన టిడిపి ఎంపిటిసి గొర్లె సూర్యం కుమారుడు భానోజీరావు అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు, టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ రాగోలు లోని జెమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కన్నీటి పర్యంతమవుతున్న సూర్యంకు ధైర్యం చెప్పి ఓదార్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అప్పలనాయుడు...

లావేరు : మండలంలోని పెద్దలింగలవలసకు చెందిన వార్డు మెంబరు వావిల్లు సాయిరాం అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న న్న విష్యం తెలుసుకున్న ఎచ్చెర్ల నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకులు లుకలాపు అప్పలనాయుడు శుక్రవారం విశాఖపట్నంలోని ఆస్పత్రికి వెళ్లిపరామర్శించారు. ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న సాయిరామ్‌ను పరామర్శించారు. త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. నాయుడు, సతివాడ, గురునాయుడు ఉన్నారు.

సాయికుమార్...

రణస్థలం : జె.ఆర్.పురంలో డాక్టర్ దుర్గాసి రామారావు ఇటీవల గుండెకు సంబంధించిన శస్త్రచికిత్స చేయించుకున్నారు. విషయం తెలుసుకున్న వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ శుక్రవారం ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈయన వెంట వైస్ ఎంపిపి మైలపల్లి కామరాజు, మండల పార్టీ అధ్యక్షులు మహంతి పెద్దరామునాయుడు, తెప్పలవలస సర్పంచ్ బొమ్మలాట శ్రీరాములు, దన్నాన హరి, ఎచ్చెర్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ నారాయణశెట్టి శ్రీనివాసరావు, మహంతి సత్యనారాయణ, కెల్ల రమణ పాల్గొన్నారు.

ప్రతి వార్డునూ అభివృద్ధి చేస్తా

ప్రజాశక్తి- పలాస

పలాస-కాశీబుగ్గ మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డునూ అభివృద్ధి చేస్తానని, మౌలిక వసతులు కల్పిస్తానని మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. మున్సిపల్ పరిధిలో 16 వార్డు శ్రీనివాస్ నగర్‌లో రూ.4 లక్షల వ్యయంతో 70 మీటర్ల సిసి రోడ్లు, రూ.2 లక్షల వ్యయంతో 165 మీటర్ల మురుగు కాలువ నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీలకతీతంగా వార్డుల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్లు బోర కృష్ణారావు, (బుజ్జి), మీసాల సురేష్‌బాబు, మున్సిపల్ కమిషనర్ టి.రాజగోపాల్, మున్సిపల్ డిఇఇ బల్ల హరి, ఎఇ అవినాష్, పలాస ప్రభుత్వాస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ డబ్బీరు భవానీశంకర్ పాల్గొన్నారు.

బాపిస్టు చర్చిలో స్వర్ణోత్సవ వేడుకలు

ఇచ్ఛాపురం : పట్టణంలోని ఆంధ్రా బాపిస్టు చర్చిలో శుక్రవారం స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి ప్రార్థనలు చేశారు. పట్టణంలో గొల్లవీధిలో 1972లో చిన్న ఇంట్లో ప్రాంభించిన చర్చి రానురానూ అధునాతన సదుపాయాలతో చర్చిని సుందరంగా తీర్చిదిద్దారు. కేవలం ఆరాధన మందిరానికే పరిమితం కాకుండా ఈ చర్చి ద్వారా నిర్వాహకులు నిత్యం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రారంబించి 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా క్రిస్టియన్లు పాల్గొని కేక్‌ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో బాపిస్టు చర్చి అధ్యక్షులు పత్తి విజయకుమార్, ప్రవీణ్ కుమార్, డాక్టర్ డి.వి.ఎస్.వివిఎన్.కుమార్, ఎం.వి.ఎస్.ఎన్.మూర్తి, వజ్రపు వెంకటేష్, జిల్లా పోస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



వేడకల్లో పాల్గొన్న క్రిస్టియన్లు

సాగునీరు సరఫరా చేయాలి



సిబ్బందితో మాట్లాడుతున్న సాయికృష్ణ

పలాస: వరి పంట భూములకు సాగునీరు అందక రైతులు ఆందోళన చెందుతున్నారని, ప్రస్తుతం పంట భూములకు సాగునీరు అవసరమని, ప్రస్తుత పరిస్థితుల్లో వంశధార సాగునీరు పంట భూములకు సరఫరా చేయకపోతే రైతులతో ధర్నా చేపడతానని ఎంపిపి ప్రతినిధి, వంశధార ప్రాజెక్టు జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ఉంగ సాయికృష్ణ వంశధార అధికారులకు హెచ్చరించా రు. మండలంలోని మోదుగులపుట్టి నుంచి నందిగాం మండలం కణితూరు వరకు వంశధార అధికారులతో వంశధార కాలువను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల నుంచి నీటి తీరువా వసూలు చేసినప్పుడు చివరి భూములకు ఎందుకు మీరు సరఫరా చేయలేకపోతున్నారని అధికారులను ప్రశ్నించారు. పలాస మండలానికి వంశధార నీరు సరఫరా అయ్యే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఇదే విషయాన్ని మత్స్య, పశుసంవర్ధకశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు దృష్టికి తీసుకువెళ్లారు. పంట భూములకు సాగునీరు అందేలా చూడాలని మంత్రిని కోరారు. ఆయనతో పాటు వంశధార ఎఇఇలు ప్రేమ్, మీనాక్షి, సాంబమూర్తి ఉన్నారు.

పోరాటాలకు సిద్ధం



మాట్లాడుతున్న ప్రభాకర్

ప్రజాశక్తి- పలాస

దేశంలో రోజురోజుకీ దళిత, పీడిత తరగతులపై సామాజిక, రాజకీయ, ఆర్థిక దోపిడీకి గురి చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డి.ప్రభాకర్ పిలుపునిచ్చారు. కాశీబుగ్గ రైల్వే ఇన్‌స్టిట్యూట్ జిల్లా కుల నిర్మూలన పోరాట సమితి ఆరోవ మహాసభలు విజయవంవంతంపై శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1998లో మొదటి మహాసభ నిర్వహించామని, 24 ఏళ్ల నుంచి దళిత పీడితులపై నిజాయితీగా నిలబడి అనేక ఉద్యమాలు చేపట్టామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న విధానాలపై నిత్యం ప్రశ్నిస్తున్నామన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రయివేటీకరణ చేయడంతో రిజర్వేషన్లు కోల్పోతామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.కృష్ణయ్య, జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, బి.గోపాల్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

బోద వ్యాధి నియంత్రణకు చర్యలు

పోలాకి : బోదవ్యాధి నియంత్రణే లక్ష్యంగా కృషి చేస్తున్నామని పోలాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఝాన్సీరాణి అన్నారు. జాతీయ బోదవ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా పోలాకి పిహెచ్‌సి, బ్రైటర్ ఫ్యూచర్ డెవలప్‌మెంట్ ట్రస్టు వారి సంయుక్తంగా శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు బోదవ్యాధిపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో డాక్టర్ నల్లి రవికుమార్, ఎఎన్‌ఎం ఎ.కమల, ఆశా కార్యకర్తలు, బ్రైటర్ ఫ్యూచర్ సంస్థ ప్రతినిధి వంక వెంకటేశ్వరరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కుట్టు మిషన్ పంపిణీ

కవిటి: మండలంలోని గొల్లపుట్టుగకు చెందిన నిరుపేద జయలక్ష్మికి బొరివంకకు చెందిన ఉపాధ్యాయుడు బల్లెడ లక్ష్మణమూర్తి, స్థానిక హెల్పింగ్ హేండ్స్ సంస్థ అండగా నిలిచింది. శుక్రవారం గ్రామానికి చేరుకున్న సంస్థ సభ్యులు లక్ష్మణమూర్తి మాస్టారి ఆర్థిక సాయంతో జయలక్ష్మి జీవనోపాధికి కుట్టు మిషన్, హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ తరపున రూ.1500, నెల రోజులకు సరిపడే నిత్యావసర సరుకులు అందించారు. కార్యక్రమంలో బల్లెడ లక్ష్మణమూర్తి, పాండవ శేఖర్, సత్య రాజు పాల్గొన్నారు.

పాఠశాలను అభివృద్ధి చేయాలని వినతి

ఇచ్ఛాపురం : మున్సిపాలిటీ పరిధిలోని అమీన్‌సాహెబ్‌పేటలో ఉన్న మున్సిపల్ పాఠశాలను నాడు-నేడుతో అభివృద్ధి చేయాలని వార్డు కౌన్సిలర్ సుగ్గు ప్రేమకుమార్, కో-ఆప్షన్ సబ్యులు సభ్యులు సాలీనా ఢిల్లీ కోరారు. ఈ మేరకు ఎంఇఒ అప్పారావును శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. పాఠశాల శిథిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.

ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తం

ఆమదాలవలస/సరుబుజ్జిలి: ఆన్‌లైన్ మోసాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సిఎఫ్‌ఎల్ కో-ఆర్డినేటర్ చిగురుపల్లి వెంకటేష్ (చిన్ను) అన్నారు. సరుబుజ్జిలి మండలంలోని చిగురువలసలో ఆర్‌బిఐ పథకంలో భాగంగా యూనియన్ బ్యాంకు సౌజన్యంతో ఎస్‌ఎస్‌టి స్వచ్ఛంద సంస్థ నిర్వహణలో ఆర్థిక అక్షరాస్యతపై శుక్రవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిఎఫ్‌ఎల్ సిబ్బంది రామారావు, వాలంటీర్ రాము పాల్గొన్నారు.

లావేరు : బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని యూనియన్ బ్యాంకు మేనేజర్ ప్రదీప్‌కుమార్ అన్నారు. మండలంలోని అదపాకలో ఖాతాదారులకు అవగాహన కల్పించారు.

మేలైన సేద్య పద్ధతులతో అధిక ఉత్పత్తి



మాట్లాడుతున్న శాస్త్రవేత్త నీలవేణి

కెవికె శాస్త్రవేత్త నీలవేణి

జలుమూరు: మేలైన సేద్య పద్ధతులు అవలంబించడం ద్వారా అధిక ఉత్పత్తులు పొందవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.నీలవేణి అన్నారు. డాక్టర్ వైఎస్ఆర్ పొలంబడి మేలైన సేద్య పద్ధతులు ఆచరణ, ధ్రువీకరణ (జిఎపి సర్టిఫికేషన్) నరసన్నపేట సబ్ డివిజన్ స్థాయిలోని నాలుగు మండలాల విఎఎలు, విహెచ్ఎలకు మండలంలోని టి.లింగాలపాడులో ఒకరోజు శిక్షణా శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సురక్షితమైన, నాణ్యమైన, అధిక ఉత్పత్తులు పొందే విధంగా వ్యవసాయ పద్ధతులు అవలంబించడంలో రైతులు నైపుణ్యం పెంపొందించుకునేలా చూడాలన్నారు. వరి, అపరాలు, మొక్కజొన్న పంటల్లో మేలైన సేద్య పద్ధతులపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో నరసన్నపేట వ్యవసాయశాఖ ఎడిఎ కె.రవీంద్ర భారతి, జిల్లా వనరుల కేంద్రం అగ్రికల్చర్ ఆఫీసర్లు వై.సూర్యకుమారి, ఐ.భానుప్రియాంక, జలుమూరు, నరసన్నపేట, పోలాకి, సారవకోట మండలాల ఎఒలు కె.సురేష్, కె.సునీత, పి.చిరంజీవి, సిహెచ్.వెంకటరావు పాల్గొన్నారు.

లైసెన్స్ తప్పనిసరి

కొత్తూరు: దుకాణాలకు లైసెన్స్‌లు తప్పనసరిగా ఉండాలని ఫుడ్ కంట్రోలర్ అసిస్టెంట్ కె.వెంకటరత్నం అన్నారు. స్థానిక బత్తిలి రోడ్డులో బరాటం సూర్యనారాయణకు చెందిన సాయి మణికంఠ కిరాణా దుకాణాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దుకాణదారులు చాలా మంది లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తున్నారని, వారు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని, లేకుంటే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. వినియోగదారులకు నాణ్యమైన సరుకులను విక్రయించాలన్నారు. చిరు వ్యాపారులు సరుకులు ప్యాకింగ్‌పై పూర్తి అడ్రస్ ఉండాలన్నారు. తయారు చేసిన తేదీ నమోదు చేయాలని స్పష్టం చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ సిబ్బంది కొరత వల్ల పూర్తిస్థాయిలో తనిఖీ చేయలేకపోతున్నామని తెలిపారు. ఈయన వెంట ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కె.లక్ష్మి, సిబ్బంది ఉన్నారు. విషయం తెలుసుకున్న స్థానిక కిరాణా షాపు యజమానులు మూసివేసి ఇళ్లకు వెళ్లిపోయారు.



సన్మానిస్తున్న సచివాలయ సిబ్బంది

శ్రీరంగవీరస్వామికి సన్మానం

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

మండలంలోని లక్కివలస సర్పంచ్ శ్రీరంగవీరస్వామి మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులుగా ఇటీవల ఎన్నికయ్యారు. ఈ మేరకు లక్కివలస సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు ఆయనకు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడుగా నియమించినందుకు ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, ఎంపిపి మేరుగు రాజేశ్వరికి, సర్పంచ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి శ్రీను, డిజిటల్ అసిస్టెంట్ నాగార్జున, వెల్ఫేర్ అసిస్టెంట్ కె.ధనుంజయరెడ్డి, ఫిషరీస్ అసిస్టెంట్ నవీన్‌కుమార్, మహిళ పోలీస్ జానకి, ఎఎన్‌ఎం తులసమ్మ, వాలంటీర్స్, ఆశ వర్కర్స్, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఒటిఎస్ పత్రాలు పంపిణీ

సంతబొమ్మాళి: మండలంలోని మేఘవరం సచివాలయంలో ఒటిఎస్ పత్రాలను సర్పంచ్ ప్రతినిధి పరపటి శ్రీనివాసరెడ్డి లబ్ధిదారులకు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పట్టా వల్ల లబ్ధిదారులకు మన ఇంటిపై సమగ్ర హక్కు ఉంటుందని పేర్కొన్నారు. ఎంపిటిసి రాజారావు, మత్స్యకార సొసైటీ సంఘం అధ్యక్షులు జోగారావు, మరువాడ ఇన్‌ఛార్జి ఈశ్వరరావు పాల్గొన్నారు.

పలుచోట్ల జనసేన జెండా ఆవిష్కరణలు




జెండా ఆవిష్కరణలో పాల్గొన్న జనసేన నాయకులు

ఇచ్ఛాపురం: మండలంలోని ఇన్నేసుపేటలో యూత్ లీడర్ దుంగు భాస్కర్‌రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యాన నిర్మించిన జనసేన జండా స్తూపం వద్ద విజయనగరం జిల్లా జనసేన నాయకులు ముక్కా శ్రీనివాస్ జనసేన జెండాను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గార, పాలకొండ జనసేన నాయకులు గర్భాన సత్తిబాబు, ఇచ్ఛాపురం జనసేన ఇన్‌ఛార్జి దాసరి రాజు, రాష్ట్ర జాయింట్ సెక్రటరీలు తిప్పన దుర్యోధనరెడ్డి, బైపల్లి ఈశ్వరరావు, మత్స్యకార వికాస విభాగ రాష్ట్ర కార్యదర్శి నాగుల హరిబెహరా పాల్గొన్నారు. అంతకుముందు సోంపేట మండలం పాలవలసలో జనసేన జెండా ఆవిష్కరించారు. అక్కడ నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మంగళవారం సంత సమీపంలో రాపాకపుట్టుగలో జనసేన జెండాను ఆవిష్కరించారు. అక్కడ నుంచి కవిటి, ఈదుపురం, ఇన్నేసుపేటల్లోనూ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో ఇచ్ఛాపురం నియోజకవర్గ నాయకులు, వీర మహిళలు, జన సైనికులు భారీగా పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

సంతబొమ్మాళి : మండలంలోని గోవిందపురం పంచాయతీ సవరపేటలో రెయ్యి రామిరెడ్డి ఆధ్వర్యాన శుక్రవారం పారిశుధ్య పనులు నిర్వహించారు. చెత్తా చెదారులను ఎత్తి గ్రామానికి దూరంగా వేశారు. కాలువల్లోను, వీధుల్లోనూ బ్లీచింగ్ పౌడర్ చల్లారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు రెయ్య ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.



చిత్రపటానికి నివాళ్లర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మౌలానా ఆజాద్‌కు నివాళి

ప్రజాశక్తి - జిల్లా యంత్రాంగం

మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతిని ఇందిరా విజ్ఞాన్ భవన్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా డిసిసి అధ్యక్షులు బొడ్డేపల్లి సత్యవతి ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్లలర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ గొప్ప విద్యావేత్త అని కొనియాడారు. దేశానికి మొదటి విద్యాశాఖ మంత్రిగా నియమించబడ్డారన్నారు. విద్యావ్యవస్థను దేశంలో ప్రతిష్టవంతంగా అమలు చేసేందుకు యూనివర్సిటీలను నెలకొల్పడమే కాకుండా విద్యను గ్రామస్థాయిలో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. కార్యక్రమంలో సనపల అన్నాజీరావు, గోవింద మల్లిబాబు, అంబటి కృష్ణారావు పాల్గొన్నారు. అలాగే నగరంలోని గాంధీ మందిరంలో ఆజాద్ విగ్రహానికి జామియా మసీదు కమిటీ సలహాదారు మహాబుల్లా ఖాన్ పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

బూర్జ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ తవిటినాయుడు, కవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ డాక్టర్ పేడాడ రాజేశ్వరరావు, సరుబుజ్జిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ రాబిల్లి భూషణరావు, ఎన్‌ఎస్‌ఎస్ పిఒ దుర్గివలస రాంప్రసాద్, నందిగాం మండలం పెద్దతామరాపల్లి మండల పరిషత్ ఆవరణలో ప్రధానోపాధ్యాయులు బాలక శంకరరావు, ఇచ్ఛాపురంలోని భారతి విద్యాసంస్థలో విద్యాసంస్థల కార్యదర్శి జోహార్‌ఖాన్, ట్రస్టీ రమణ మూర్తి, ప్రిన్సిపాల్ ఐ బి.పండా, ఎఒ ప్రేమ్ సర్తాజ్ ఖాన్, ప్రమోద్ కుమార్‌లు ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.